# తీయగా ప్రాణాలు తీయగా

"కృష్ణంరాజుగారమ్మాయికి అనకాపల్లి సంబంధం ఖాయమయిందటండీ" ఆ వార్త విన్న రామరాజు సంతోషం పట్టలేక పోయాడు. అంతలా సంతోషించడానికి కృష్ణంరాజు ఇతని అన్నకాదు, తమ్ముగాని పినతండ్రి కాని అంతకన్నా కాదు; వీళ్ళ మధ్యసలు చుట్టరికమేలేదు. వీళ్ళిద్దరికీ మధ్య స్నేహమైనా లేదు, పైగా వీరిద్దరూ బద్ధ విరోధులు. అదీగాక రామరాజుకి పెళ్ళవాల్సిన అమ్మాయుంది. ఇంతా వింతేమిటంటే నెలరోజుల క్రితం తనమ్మాయిని ఇదే అనకాపల్లి సంబంధానికి చెప్పెళ్లాడు. ఇప్పుడదే అబ్బాయి తమ శత్రువులమ్మాయిని చేసుకుంటూంటే ఇతనికి సంతోషం ఎందుకో అర్థంకాని భార్య ముక్కున వేలేసుకుని వంటింట్లోకెళ్లింది. అప్పుడే వచ్చిన గుమాస్తా "అయ్యా! ఈ వార్తవిన్నారా! మనం వెళ్ళిన అనకాపల్లి సంబంధాన్నే కృష్ణంరాజుగారు తమ అమ్మాయికి ఖాయం చేసుకొచ్చాడు. ఇతర లాంఛనాలన్నీ గాక ఇరవై అయిదు ఎకరాల కొబ్బరితోట, మూడు లక్షల రొక్కం. ఉన్నదంతా పెళ్ళికే పెడితే ఇకతనకేం మిగులుందట. పెళ్లవడమేమిటి. కృష్ణంరాజు పాలేరయినా అవాలి లేదా ఐ.పి. పెట్టి దేశాలట్టుకుపోవాలి" అని పద్దుపుస్తకాల్లో తల దూర్చేశాడు.

రామరాజు, కృష్ణంరాజు ఇదివరకు కలిసే వ్యాపారం చేసేవారు. ఏదో పేచీ వచ్చి ఇద్దరూ విడిపోయారు. వారితో బాటు ఊరు రెండుగా చీలి పోయింది. దాంతో కక్షలు కుట్రలు కూడా పెరిగాయి. రామరాజు కూతురు కృష్ణంరాజు కూతురు ఒకే వయసువారు. వాడికూతురు పెళ్ళికన్నా ముందు మనమ్మాయి పెళ్లే ముందర చెయ్యాలని రాజులిద్దరూ కూడ తెగ తాపత్రయ పడనారంభించారు. ఇతను లక్షంటే అతను రెండు లక్షలు. అతను పదెకరాలంటే ఇతను పదిహేనెకరాలు; అలా ఒకరు వెళ్ళొచ్చేటికే రెండో వారూ-వెళ్లడం వంతుల మీద మళ్ళీమళ్ళీ వెళ్లడం. ఆ మగపెళ్ళివారికి మతిపోయి 'మీకూ మీ సంబంధానికీ ఓ దండం' అనడం మామూలై పోయింది. చాలా రోజులు ఏ రాజుగారికీ అల్లుడు కుదరలేదు. ఓ శుభ ముహూర్తాన రామరాజుగారి జోడెడ్ల బండి అనకాపల్లిలో వాలింది. పదమూడెకరాల కొబ్బరి తోట, రెండులక్షల రొక్కం ఇస్తానన్నాడు. రెండు రోజులాగి కృష్ణంరాజు వెళ్ళాడు. ఇరవైఅయిదు ఎకరాల కొబ్బరితోట, మూడు లక్షల రొక్కం తాంబూలాలిప్పుడే అన్నాడు. వాళ్లు మొగ్గారు. పెళ్ళి ఖాయం అన్నారు. అంతకంటే ఎక్కువిస్తానని రామరాజు రాలేదు ఇదువరకటిలా.

○ ○ ○

"డాక్టరై ఉండి ఇలా ఎందుకు ప్రవర్తించాడో నాకర్థం కావడం లేదు. ఈ మందులన్నీ రెగ్యులర్‌గా వాడితే ఓ యాడివపాటు లైఫ్‌కి గ్యారంటీ ఇవ్వగలను-అదీ జాగ్రత్తగా ఉంటే"

"డాక్టరు గారూ! ఎంత డబ్బైనా పరవాలేదు మా నారాయణ బ్రతకాలి"

"లాభం లేదండీ! ఆసలే హార్ట్ పేషంటు దానికి తోడు మీ నారాయణకి లేని కంప్లైంట్ లేదు-లేని అలవాటూ లేదు"

"ఫారిన్ తీసుకెళ్తే నయమవుతుందాండీ?"

"మీ తృప్తికోసం కావాలంటే తీసుకెళ్ళండి. కానీ ఈ నారాయణ ఓ ఏడాది కన్నా బ్రతకడమన్నది ఆల్మోస్ట్ ఇంపాసిబుల్"

○ ○ ○

కృష్ణంరాజు గారమ్మాయిని పెళ్ళాడింది ఆ పేషంటు నారాయణే. రామరాజు ఆ నారాయణ రాజు అనారోగ్యం గురించి, అలవాట్ల గురించి పూర్తిగా తెలుసు. కృష్ణంరాజును పడగొట్టాలనే తను ముందు వెళ్ళినట్టే వెళ్ళి పక్కకు తప్పుకున్నాడు.

అందుకే ఆ పెళ్ళి వార్త విని విపరీతంగా సంతోషించాడు. *

వాసు


* ఆదా చెయ్యండి *

రూ॥ 120/- కే

నెల్కో



2- బాండ్ ట్రాన్సిస్టర్

* టూ-ఇన్-వన్ టైప్

* ఒరిజినల్ ధర 300/- రు.

* కానీ మీకు అది 170/-రూ. లకే వస్తుంది. అన్ని ఖర్చులతో కలిపి.

* మీ ఇంటికి ఉచితంగా పోస్టులో అందివ్వ బడుతుంది.

* ఎ.సి. కరెంట్‌తో గానీ, బాటరీతోగానీ ఆపరేట్ చెయ్యవచ్చు.

* 2 సం॥ గ్యారెంటీ.

* నష్టం లేదు. క్వాలిటీ గ్యారంటీతో అందుతుంది.

* మీ ఆర్డర్లు ఈరోజే పంపండి.

SARASWATI
ENTERPRISES (JH)
6, Rasheed Market,
Delhi-51.

# మా ఊరు పోవద్దు...!

శ్రీసుభా

ఇన్నేళ్ళ తర్వాత, అదీ పదహేనేళ్ళ తర్వాత మా ఊరు వెళ్ళవల్సి వస్తుందని నేననుకోలేదు. పుట్టి పెరిగిన ఊరు వెళ్ళి అక్కడో నాల్గురోజులు వుండడం అదో అనుభవం ... మనకన్నా పెద్దవాళ్ళు మనల్ని తేరిపారచూసి 'ఎలా వున్నావ్', 'పిల్లలెంతమంది', 'తల నెరసిపోయిందే' అంటూ పలకరించి భయపెడితే, కళ్ళ ముందు పుట్టిపెరిగిన గడుగ్గాయిలు అంందాలుగా ఎదిగి మనల్ని ఖాతరు చేయకుండా తిరుగుతూవుంటే కొద్దిగా ఈర్ష్య, కించిత్ బాధ, వీసమెత్తు ఆనందం కల్గుతాయి.

నన్ను చూసి "మీరెవరు" అంటూ ఒకరికి పదిమంది వందసార్లు అడిగారు! నేనెవర్నని చెప్పను! పాతిక సంవత్సరాలు ఆ ఊరు నాది...ఆ ఊళ్ళో గాలీ నీరూ నావి! అలాంటిది బ్రతుకుతెరువు ఆ ఊరు నుంచి నన్ను తరిమికొట్టింది.... జీవితం బరువయిన మూటయితే, దాన్ని భుజాన వేసుకుని ఊరు వదలిపెట్టిన వాళ్ళల్లో నేను ఒకణ్ణి!!

మా నాన్నగారుచేసిన ఉద్యోగపుచిహ్నాలు, నేను తిరిగిన రోడ్లు, చదువు మొదలు పెట్టిన ఎలిమెంటరీ స్కూలు, ఆపైన హైస్కూలు, పొడవైన బజారు శివాలయం, దానికి ఎదురుగా చెరువు, చెరువు గట్టున సిమ్మెంట్ బెంచీలు, అటు పార్కు.. ఊరు చివర్న క్లబ్, మేం అద్దెకున్న యిళ్ళు, వాటి యింటి యిజమానులు,... స్నేహితులతో కలిసి తిరిగిన జ్ఞాపకాలు! నేను పరిచయస్తులకోసం, స్నేహితుల కోసం వెదికాను ... చిన్నప్పటి సంతోషాల్నీ, సరదాల్నీ, బాధల్నీ ఒకసారి అందరితో పంచుకోవాలన్పించింది. నాకు తెలుసు వెర్రితనం అని! కానీ-నిక్షేపాలు దాచివుంచిన పెట్టె చాలా సంవత్సరాల తర్వాత తెరిచిచూస్తే కల్గే ఆనందమే నాకు మా ఊరునిచూస్తే పుట్టుకొచ్చింది.. "నువ్వు సుబ్బారావువి కదూ! పెద్దవాడి



